# బదర్ యుద్ధము యొక్క మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నాహాల విశ్వాసభరిత ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 16.06.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ۬ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

యుద్ధము కొరకు మక్కా అవిశ్వాసుల సన్నాహాల కొన్ని విషయములు ఇంతకు ముందు ప్రస్తావించబడెను. దీని గురించి మరి కొన్ని వివరములు ఇట్లు గలవు. ఉమయ్య బిన్ ఖల్ఫ్, అబూ లహబ్ యుద్ధములో పాల్గొనకూడదని భావించుకొనిరి. కాని ఉమయ్య బిన్ ఖల్ఫ్ వద్దకు వచ్చి అబూ జహల్ ఇట్లనెను.

నువ్వు ఖురైష్ నాయకులలో పరిగణించబడుతావు, కావున నువ్వు యుద్ధములో పాల్గొనకపోయినచో ప్రజలు కూడ వెనుకంజ వేస్తారు. అందుకే నువ్వు మా వెంట తప్పక బయలు దేరుము. ఒకటి రెండు రోజుల ప్రయాణము తర్వాత నిస్సందేహంగా నువ్వు తిరిగి రావచ్చును.

వాస్తవానికి మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమయ్య మృత్యువు గురించి భవిష్యవాణి చేసినందున ఉమయ్య యుద్ధములో పాల్గొనకూడదని వెనుకంజ వేస్తుండెను. దీని పూర్తి వివరములు బుఖారిలో లభిస్తాయి.

అబూలహబ్ తన బదులు మరో వ్యక్తిని పంపించెను. ఆతిక బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ స్వప్నము వలన అతను యుద్ధమునకు వెళ్లలేదు. ఒక వ్యక్తి చేతిలో ఏదో వస్తువు పెట్టినట్లు ఆతిక స్వప్నము ఉన్న దని అబూలహబ్ అనేవాడు. (అనగా అది తప్పక పూర్తి అగును).

మక్కా అవిశ్వాసుల సైన్యము ఎంతో ఉత్సాహము, ఉత్తేజముతో బయలు దేరెను. ఆ సైన్యములో సైనికుల సంఖ్య ఒక వెయ్యి వరకుండెను. వారి వద్ద వంద లేదా మరి కొందరి దృష్టిలో రెండు వందల అశ్వములుండెను, 700 ఒంటెలుండెను, 600 వందల రక్షణ కవచములుండెను, ఇంకా ఇతర యుద్ధ ఆయుధములు ఉదా॥ బర్ఛీలు, ఖడ్గములు, బాణములు, విల్లులు పెద్ద సంఖ్యలో ఉండెను.

ఖురైషీలు మక్కా నుండి బయలు దేరి జుహ్ఫ ప్రాంతములో విడిది చేసిరి. ఇది మదీనా నుండి 82 కిలో మీటర్ల దూరములో నున్నది. ఇక్కడ జహీమ్ బిన్ సల్లత్ అను ఒక వ్యక్తి ప్రజలతో తన ఒక

స్వప్నమును ప్రస్తావించెను. అతడు ఆ స్వప్నములో ఇట్లు చూసెను. ఒక వ్యక్తి అశ్వముపై ఎక్కి వచ్చెను. అతని వెంట ఒక ఒంటె కూడ ఉండెను. అతడిట్లనెను. ఉత్బ బిన్ రబీఅ, షైబ బిన్ రబీఅ, అబుల్‌హకమ్ బిన్ హిశ్శామ్ అనగా అబూజహల్, ఉమయ్య బిన్ ఖల్ఫ్ మరియు ఫులానా ఫులానా ఖురైష్ నాయకులు హతమైనారు. అనంతరం అతడు తన ఒంటె మెడపై బర్ఛీతో కొట్టి మన గుడారము వైపు వదిలి పెట్టినాడు. కావున అతని ఒంటె రక్తము మన సైన్యపు ప్రతి గుడారమునకు అంటుకున్నది. ఈ స్వప్నమును విని అబూజహల్ అవహేళన, ఆగ్రహముతో ఇట్లనెను. అబ్దుల్ ముత్తలిబ్‌లో ఇప్పుడు మరొక ప్రవక్త పుట్టినాడు. రేపు మనము యుద్ధము చేసినచో ఎవరు హతమైతారో బాగుగా తెలిసి పోవును.

అబూసుఫ్యాన్ కూడ యుద్ధము నుండి తప్పించుకొనుటకు ప్రయత్నించండని అబూజహల్‌కు సందేశము పంపెను.

అబూసుఫ్యాన్ పంపిన ఈ సందేశమును విని అబూజహల్ ఇట్లనెను. దైవ ప్రమాణముగా! మనము బదర్ వద్దకు తప్పక వెళ్లెదము, అక్కడ మనము మన ఒంటెలను వధించెదము, మద్యము సేవించెదము, మన బానిసలు మన ముందు పాటలు పాడుదురు. ఈ విధంగా మొత్తం అరబ్‌లో మన ప్రయాణము, సైన్యము గురించి వార్త చేరును, వారు మనతో ఎల్లప్పుడు భయపడుదురు.

అబూసుఫ్యాన్ ఈ సందేశము వలన బనూ అదీ, బనూ జుహ్‌ర తిరిగి వెళ్లిపోయిరి, వారు యుద్ధములో పాల్గొనలేదు. అబూతాలిబ్ కుమారుడు తాలిబ్ కూడ అవిశ్వాసుల వెంట ఉండిరి. మార్గమధ్యలో అవిశ్వాసులు వారితో ఇట్లనిరి. నువ్వు మాతో రానైతే వచ్చినావు. కాని నీ సానుభూతి మొత్తం ముహమ్మద్ (స.అ.స) కొరకే ఉంటుందనే విషయము మాకు తెలుసు. కనుక తాలిబ్ తమ అనేక సహచరులతో కలిసి తిరిగి వెళ్లిపోయిరి. తిబ్రిలో ఒక చోట ఇట్లు సైతం ప్రస్తావన గలదు. తాలిబ్ మక్కా అవిశ్వాసులతో కలిసి బయలు దేరినారు. కాని వారి ప్రస్తావన హతులలో గాని ఖైదీలలో గాని లభించదు. ఇలాగే వారు ఇంటికి కూడ తిరిగి చేరుకోలేదు.

హిజ్రి 2వ సంవత్సరం రమజాన్ 12వ తేదీన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలు దేరిరి. వారి వెంట 300 కంటే కొంచెం ఎక్కువ అనుచరులుండిరి. అధిక కథనములలో ముస్లిముల సంఖ్య 313 అని వ్రాసి ఉంది. వీరిలో 74 మంది వలసదారులు కాగా మిగతా వారు అన్సార్. అన్సార్ పాల్గొన్న మొదటి ఘజ్వ (యుద్ధము) ఇదే. మదీనాలోనే ఉండాలని హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి)ను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఎందుకనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె అయిన ఉస్మాన్ (రజి) సతీమణి రుఖయ్య అనారోగ్యముతో బాధపడుతుండిరి.

యుద్ధము కొరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయలు దేరుటకు సిద్ధముగా కాగా ఒక మహిళ ఉమ్మె వర్ఖ బిన్తె నౌఫల్ ఇట్లు వేడుకొనెను. జిహాద్‌లో పాల్గొనుటకు నాకు కూడ అనుమతి

ఇవ్వండి. నేను మీ వెంట రోగులకు సపర్యలు చేయుదును. తద్వారా బహుశా అల్లాహ్ తఆలా నాకు కూడ అమరత్వము ప్రసాదించవచ్చును. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు బదులిచ్చిరి. నువ్వు నీ ఇంట్లోనే ఉండు. అల్లాహ్ తఆలా నీకు అమరత్వమును ప్రసాదించును. అనంతరం హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు ఖిలాఫత్‌లో ఉమ్మె వర్ఖను వారి బానిస, దాసి హత్య చేసెను. ఇలా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము వారు అమరులైనారు.

ఈ యుద్ధములో ముస్లిముల వద్ద ఐదు లేదా కొన్ని కథనముల ప్రకారము రెండు అశ్వములుండెను. 60 రక్షణ కవచములుండెను, 70 లేదా 80 ఒంటెలుండెను. అనుచరులు రిజ్వానుల్లాహు అలైహిమ్ కొరకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు దుఆ (ప్రార్థన) చేసిరి. ఓ అల్లాహ్! వీరికి పాదరక్షలు లేవు, వీరికి సవారీలను ప్రసాదించుము. వీరికి దుస్తులు లేవు, వీరికి దుస్తులను ప్రసాదించుము, వీరు ఆకలితో ఉన్నారు, వీరికి పుష్కలంగా భోజనము అందించుము. వీరు పేదలు, తన కరుణతో వీరిని ధనవంతులుగా చేయుము. అనంతరం ఈ దుఆ ఆమోదించబడెను. యుద్ధము ముగిసిన తర్వాత సవారీ లేని వారొక్కరు కూడ లేకుండిరి. ఆహార ధాన్యములు ఎంత అధికంగా లభించెననగా భోజనము కొరకు ఎలాంటి కొరత లేకుండెను. బట్టలు లేని వారికి బట్టలు లభించెను. యుద్ధ ఖైదీలను విడుదల చేయుటకు లభించిన పరిహారముతో ప్రతి కుటుంబము ధనవంత కుటుంబముగా మారెను.

హజ్రత్ ఉస్మాన్ (రజి)తో పాటు మరికొందరు వినమ్రులకు యుద్ధములో పాల్గొనుటకు దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి ఇవ్వలేదు. వీరిలో హజ్రత్ అబూ ఇమామ బిన్ సాలబ తల్లి అనారోగ్యముతో బాధ పడుతుండిరి. అనుచరులతో యుద్ధ సన్నాహాలు చేయిస్తున్న హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌ను సర్పము కాటేసినందున వారు యుద్ధములో పాల్గొనలేక పోయిరి. ఇలాగే వారు సల్లల్లాహు అలైహి వసల్లం పిన్న వయస్కులైన అనుచరులను మార్గమధ్య నుండే తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించిరి. వీరిలో ఉమైర్ బిన్ అబీ వఖ్ఖాస్ కూడ ఉండిరి. తిరిగి పోవాలనే ఆదేశము విని వారు రోధించడం మొదలు పెట్టిరి. కావున వారికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి ప్రసాదించిరి. తద్వారా వారు ఈ యుద్ధములో పాల్గొని అమరులైనారు.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనిరి.

నేడు ఎటువంటి కాలము వచ్చినదనగా ప్రజలు ఇస్లాం, విశ్వాసము కొరకు త్యాగము ఇవ్వకుండా ఉండుటకు సాకులు, కారణాలను వెతుకుతారు. సమయము వచ్చినప్పుడు మాకు ఈ ఇబ్బంది, అటంకము గలదని అంటారు. కాని పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి వలన ముస్లిములలో త్యాగ భావము ఎంత వరకు ఏర్పడెననగా పెద్ద పురుషులు, స్త్రీలను అటుంచితే పిల్లలు కూడ ఇటువంటి ఉత్సాహముతో నిండి ఉండిరి.

ఈ ప్రయాణ సందర్భమున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తన తర్వాత అబ్దుల్లాహ్ బిన్

ఉమ్మె మక్తూమ్‌ను మదీనాకు అమీర్‌గా నియమించిరి. కాని అబ్దుల్లాహ్ అంధులైనందున మదీనాకు గట్టి ఏర్పాట్లు అవసరమనే ఆలోచనతో అబూలుబాబ బిన్ మున్జిర్‌ను మదీనాకు అమీర్‌గా నియమించి, వారిని తిరిగి పంపించిరి. ఇదే విధంగా ఖుబా కొరకు ఆసిమ్ బిన్ అదీని అమీర్‌గా నియమించిరి. ఇస్లామీయ పతాకమును మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు తఆలా అన్‌హుకు అందించిరి. ఈ పతాకము తెల్లగా ఉండెను. దీనితో పాటు నల్ల పతాకము కూడ ఉండెను. వీటిలోని ఒకటి హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హు వద్ద ఉండెను. ఈ పతాకము హజ్రత్ ఆయిషా (రజి) దుప్పటితో సిద్ధము చేయబడెను. మరొక నిల్లటి పతాకము మరొక అన్సారీ అనుచరుని వద్ద ఉండెను. ఒక కథనము ప్రకారము ఇస్లామీయ సైన్యము వద్ద మూడు జెండా లుండెను. వలసదారుల జెండా హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ వద్ద ఉండెను. ఖజ్రజ్ తెగ పతాకము హజ్రత్ హుబ్బాబ్ బిన్ మున్జిర్ వద్ద ఉండగా, ఔస్ తెగ జెండా హజ్రత్ సాద్ బిన్ మఆజ్ వద్ద ఉండెను.

మిగతా వివరములు తర్వాత ప్రస్తావించబడునని హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తెలిపి, కొందరు మృతుల సద్గుణములను ప్రస్తావించి, అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

గౌ။ షేఖ్ రహ్మానీ గారు ఆఫ్ యు.కె., గౌ။ తాహిర్ ఏ.జి. హోమా గారు ఆఫ్ మహ్దీఆబాద్ డోరీ బుర్కినాఫాసూ, గౌ။ ఖ్వాజా దాఊద్ అహ్మద్ గారు, గౌ။ సయ్యద్ తన్వీర్ షాహ్ గారు ఆఫ్ సిస్కాటౌన్ కెనడా, గౌ။ రానా ముహమ్మద్ జఫ్రుల్లాహ్ ఖాన్ గారు మురబ్బి సిల్సిల. ఈ మృతుల క్షమాపణ, ఉత్తమ స్థాయిల కొరకు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ
لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*